Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 228 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :228 | శుక్రవారం 15 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు

## టీడీపీ కైవసం

- ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ఘన విజయం
- పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో విపక్ష వైసీపీకి ఎదురుదెబ్బ
- పులివెందులలో 30 ఏండ్ల తర్వాత అధికార టీడీపీ జెండా ఎగురవేసింది.
- ఘర్షణలు, పోలీసుల పహారా మధ్య సాగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం
- జడ్పీటీసీ ఉపఎన్నిక.. పులివెందులలో వైసీపీ ఓటమి

మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా

## ప్రయాణం చేయొచ్చు

- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు
- ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో మాటామంతీ
- రేపటి నుంచే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- విజయవాడలో ప్రారంభించనున్న సీఎం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ పిఎన్బిఎస్ లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించ నున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన - మిగతా3లో



పాక్ నేతలు, అధికారుల

## ప్రేలాపనలు!

- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!
- ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయి
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటే
- పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదు

వైఎస్ జగన్ వ్యాఖ్యల్లో


## తప్పేముందీ?



- ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుంది
- ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించిన చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడని అన్నారు.
- ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడు
- అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదు
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అక్కడ జరిగింది పోలింగ్ కాదు, రిగ్గింగ్ - మిగతా3లో



## కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- 33 మంది మృతి.. 220మంది గల్లంతు
- కిష్త్‌వార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి
- రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి.

జగన్‌ది నీతిమాలిన

## రాజకీయం..



- తెరవెనుక పొత్తులకు ఆయనే బ్రాండ్
- "ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌ది
- మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్
- చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం



## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి

- ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి
- ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలి

- భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు
- తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు
- ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్
- తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు
- ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు



## దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొద లుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది.. అఉఈ, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వ రస్వామి ఆలయం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఆలంపూర్లోని జోగు లాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం,కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు - మిగతా3లో

# టిడిపి నాయకులకు ఘన సన్మానం






**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 14:**
కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి ప్రాంతంలోని అగ్ని మారెమ్మ దేవాలయ ప్రాంగణంలో టిడిపి నాయకులను తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు. ముందుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యం లో రెస్కో చైర్మన్ ప్రతాప్, డైరెక్టర్ ఆర్ముగం, ఏఎంసి డైరెక్టర్ అస్మా ఇర్ఫాన్ లను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ముందుగా తమను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ ఎంపి కకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు ధన్యవాదాలు తెలిపారు. తమను సన్మానించే అభినందనలు తెలిపిన టిడిపి కుటుంబ సభ్యుల అభిమానాన్ని ఎన్నటికీ మరిచిపోలేమని, పార్టీ అధినేత నమ్మకాన్ని కాపాడు కుంటూ, సాటి నాయకుల అభిమానాన్ని నిలుపుకునేలా తమ పదవీ బాధ్యతలను నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కో ఇన్చార్జి తిరుమగళ్, టీఎన్ఎస్ఎఫ్ మునియప్ప, యూనిట్ ఇన్చార్జీలు డీకే పల్లి మణి, నభి, కో ఇంచార్జి వేలు, కౌన్సిలర్ జగదీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, 9వ వార్డు మహిళా అధ్యక్షురాలు షహనాజ్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు అల్లాబకాష్, భాస్కర్, ఇర్ఫాన్, టికె సోమశేఖర్, నాగభూషణం, అస్లాం, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీష్‌ను కలిసిన

## నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, కుప్పం రెస్కో డైరెక్టర్

## ఎన్ఎస్ తులసినాథ్,

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 14:**



చిత్తూరు జిల్లా బిజెపిఅధ్యక్షుడు జగదీష్ నాయుడుని గురువారం బిజెపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్,కుప్పం రెస్కో డైరెక్టర్ ఎన్ఎస్ తులసినాథ్, కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిసలహా కమిటీ సభ్యులు కాశీనాథ్ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా భారీపూమాలతో సత్కరించారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తమను గుర్తించి నామినేటెడ్ పదవులు వచ్చేందుకు కృషిచేసిన జగదీష్ నాయుడుకు వారు సన్మానం చేసినట్టు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీష్ నాయుడు పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు తగినగుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు.

## కొత్తపేట అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్14:**
కుప్పం పట్టణం కొత్తపేట అభివృద్ధిలో భాగంగా ప్రారంభమైన పనులను ఆర్అండ్‌బిడిఇతో కలిసి కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్,యూనిట్ ఇంచార్జి ముఖేష్ (అప్పు)ల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కోఇన్చార్జి వరదరాజులు,మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు హరినాథ్ గౌడ్,నాట్టార్ కృష్ణన్,సురేష్,సుకుమార్,అమర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11వ క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ కొత్తపేట అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం,కే పి ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబులు స్థానిక అవసరాలను గుర్తించి, ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కుప్పం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. కొత్తపేటలో ఆరంభమైన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు వరం

### బాదిత కుటుంబాలకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 14:**
ముఖ్యమంత్రి సహాయనిధి బాధితకుటుం బాలకు వరంలాంటిదని చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు నాలుగు లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కులను గురువారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాల పాలిట కల్పవృక్షంగా పని చేస్తుందని,కష్టాలలో ఉన్నవారికి సీ.యం. రిలీఫ్ ఫండ్ సాంత్వనిస్తుందని తెలియ జేశారు. చెక్కులను అందుకున్న బాధితులు కూటమి ప్రభుత్వానికి, చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అందరి కలిసికట్టుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం...

### విభేదాలు వీడండి అభివృద్ధికి ముందడుగు వేద్దాం ..
### ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్
### సుమారు 500 ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ లో ట్రాక్టర్ నడిపిన డాక్టర్ రాహుల్

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 14:**
అందరూ కలిసికట్టుగా గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం విభేదాలు వీడండి అభివృద్ధికి ముందడుగు వేద్దాం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ అన్నారు గురువారం పెనుమూరు పులిగుండు నుండి పెనుమూరు బస్టాండ్ అలాగే వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు సుమారు 500 ట్రాక్టర్లతో రైతు సంబరాల సభ సూపర్ సక్సెస్ అయింది అని డాక్టర్ రాహుల్ తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎన్ని సంవత్సరాలు వెనకబడిఉంది మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సారథ్యంలో అందరూ కలిసికట్టుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం అని తెలిపారు మన నియోజకవర్గానికి, భారత్ బయోటిక్, పాలిహౌస్, రెండు పరిశ్రమలు తీసుకు వస్తున్నాం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ డైరెక్ట ర్ నాగేశ్వరరావు జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు తలారి రెడ్డ ప్ప, ప్రకృతి షెల్టర్ చైర్మన్ పాలసముద్రం టిడిపి యువ నాయ కుడు తాళ్లూరి శివ,యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ పెనుమూరు వ్యవసాయ శాఖ సహకార సంఘ అధ్యక్షుడు కృష్ణం నాయుడు, గంగాధర్ నెల్లూరు టిడిపి యువ నాయకుడు హరీష్ యాదవ్ ,నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, ఎస్ఆర్ పురం వ్యవసాయ శాఖ సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి డైరెక్టర్ నాగరాజు, హేమాద్రి యాదవ్ నరేష్, వెదర్ కుప్పం సహకార సంఘ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు ఇందిరమ్మ, రాజశేఖర్ నాయు డు, గంగాధర్ నెల్లూరు మండలాధ్యక్షుడు స్వామి దాస్ బుల్లెట్ రాజా, శేఖర్ రాజు అరుల్ నాదన్ సాంబశివ, శ్రీహరి రెడ్డి పుల్లూరు బాబు, మాజీ సర్పంచ్ కుప్పయ్య, నరేష్, వెదురుకుప్పం మండలం లోకనాథ్ రెడ్డి మోహన్ మురళి కిషన్ చంద్ చాణిక్య, ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రమశిక్షణ విద్యార్థులకు విజయ సోపానాలు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 14:**
విద్యార్థి దశలో విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో మంచి సంకల్పంతో తమ ఉన్నత అవకాశాల ను అందుపుచ్చుకోవాలని ప్రముఖ మోటివేటర్ ఆర్ ఎన్ రామలింగం ఉద్ఘటించారు. గురువారం రోజు ప్రభుత్వ వృత్తి విద్యాకళాశాలలో విద్యార్థులు ఉద్దేశించి ఉత్ప్రేరణ ప్రసంగాన్ని మోటివేషన్ స్పీచ్ విద్యార్థుల్ని ఆకట్టుకుంది.. ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలు బాగా కష్టపడి చదివి తే మిగిలిన 80 సంవత్సరాలు సుఖవంతమైన జీవితానికి పునాదులవుతుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.. అదేవిధంగా గ్రామీణ విద్యార్థులు మాత్రమే ఉన్నత స్థానాలకు చేరి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణను అలవర్చుకుంటే తమ గమ్యాన్ని చేరడం సులభతరం అవుతుందన్నారు. అదేవి ధంగా రామలింగంని కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మరియు విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్, అధ్యాపకులు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో

## మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై వ్యాసరచన పోటీలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 14:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యాన మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ సంకల్పంలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల వాడకం వలన వచ్చే అనారోగ్య సమస్యలు, నివారణా చర్యలు, వాటి వ్యాప్తి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు. యుజి., పీజీ విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ, వ్యాసరచన పోటీలను ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామింగు ఆఫీసర్సు డా. ఎమ్. హరికృష్ణ, డా. టి. వెంకటస్వామి, డా. జి. శైలమ్మ నిర్వహించారు.

## వందలాది ట్రాక్టర్లతో
## అన్నదాత- సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్14:**



శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామం నుంచి ఏపీ సీడ్స్‌సర్కిల్, నాలుగు మాడ వీధులు ర్యాలీగా ఎద్దుల బండిలో తిరిగిన శ్రీకాళహస్తి శాస నసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న రైతులు. ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి సహాయం కింద? 20,000/-అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తొలివిడతగా 7000/- అందించడం జరిగింది. ఇటీవల స్వర్గస్తులైన మాజీ శాసనసభ్యులు చెంచురెడ్డి రెండు నిమిషాలు మౌనం పాటించిన ఎమ్మెల్యే బొజ్జల. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనం ఈ రోజు కడుపు నిండా అన్నం తింటున్నా అన్న ఆరోగ్యంగా ఉన్నాం అన్న ఒకరి కష్టం ఆ కష్టం మన రైతన్న వల్లే, ఇక్కడకు చెప్పిన వెంటనే ఈరోజు ఇంత పెద్ద ఎత్తున రైతులు వచ్చారు, గోపాలన్న కడుపులో పుట్టిన అదృష్టం వల్ల ఈరోజు ఇంతమంది రైతులు నాకోసం వచ్చారు అని, ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రైతుల కోసం ప్రతి ఏడాది 20వేల రూపాయలు వేస్తారు. మొదటి విడతగా ఏడువేల రూపాయలు వేయడం జరిగింది. రైతులకు రైతు సంక్షేమంకోసం పాటుపడే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘనంగా పెద్దపంజాణి, గంగవరం

## త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారం

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 14:**



పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాని మండల సింగిల్ విండో, గంగవరం మండల సింగిల్ విండో కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి నూతన కమిటీచే ప్రమాణం చేయిం చారు. పెద్దపంజాణి మండల సింగిల్ విండో అధ్యక్షులుగా శ్రీరాములు, డైరెక్టర్ లుగా గంగప్ప, హరినాథ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా గంగవరం మండల సింగిల్ విండో అధ్య క్షులుగా ప్రసాద్ నాయుడు, డైరెక్టర్లుగా కే.హరిబాబు, శివరామి రెడ్డిలు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తదనంతరం శాసన సభ్యులు అమరనాథ రెడ్డి ప్రశాంగించారు.. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీ నేతలతో పాటు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాల వలలో పడద్దు...
## డీఎస్పీ శ్రీనివాసరావు






**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు 14 :**
డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని డీఎస్పీ మాట్లాడారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు చాలా ప్రమాదకరమన్నారు.బ్యాంక్ ఖాతా, ఏటీఎంపిన్ నెంబర్లు, ఓటీపీలు ఎవరితోనూ షేర్ చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జయచంద్ర,ఎస్సై నాగరాజు ,ట్రైన్ ఎస్సై స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన ఆహారం విద్యార్థులకు అందించాలి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు14:**
నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పుదిపట్ల ఉన్నత పాఠశాలలో అమలులో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలును పర్యవేక్షించారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు భోజనం చేస్తున్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సురేష్ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రకోట స్వాతంత్ర్య సంబరాల్లో
## గడ్డం వారి పల్లి సర్పంచ్ భాగ్యవతి హరినాథ్



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు14:**
ఢిల్లీలో జరగనున్న స్వాతంత్ర్య సంబరాల్లో గడ్డం వారి పల్లికి చెందిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్కు ఆహ్వానం వచ్చింది. పంచాయతీలో అనేక సంస్కరణలు తేవడంతో పాటు వాటర్షెడ్ నిర్వహణలో అత్యంత ప్రతిభగనిపర్చిన సర్పంచ్ భాగ్యవతి హరినాథ్‌ను అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది, ఈనెల 15న ఎర్రకోట లో జరిగే సంబరాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు భాగ్యవతి హరినాథ్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఓటమెరుగుని దిరుడు రామకృష్ణారెడ్డి వర్ధంతి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 14:**
చిత్తూరు మాజీ ఎంపీ దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి వర్ధంతిని తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి తొలుత కెలవాతి లోని రామకృష్ణారెడ్డి ఘాట్ వద్ద పలమనేరు ఎమ్మెల్యే నూతన కాలువ అమర్నా థరెడ్డి గువ్వల రమేష్ రెడ్డిలు నివాళుల ర్పించారు తర్వాత చౌడేపల్లిలో గల రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చౌడే పల్లి సమితి స్థాయి నుంచి ఢిల్లీ ఎంపీ స్థాయి వరకు దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి ,సమాజానికి చేసిన సేవలను గురించి ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశంపార్టీ నాయకులు కుమార్ రెడ్డి ,అర్జున్ రాయల్, పెద్ద ఎల్లకుంట్ల రమేష్, గడ్డం వారి పల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, చారాల విజయ భాస్కర్ రెడ్డి, బాబు నాయుడు, పవన్ కుమార్ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చు

-మొదటిపేజీ తరువాయి

పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్



లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు మహిళావర్గం కోసం అమలు చేస్తున్నారు. 1983లో పార్టీ పెట్టిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. 1986లో మహిళలకు ఆస్తిహక్కు తెచ్చారు. మహిళల కోసం పద్మావతీ మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ హయాంలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో ప్రతి కి.మీ.కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ.కు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మీ.కు ఒక హైస్కూల్, ప్రతి మండలానికో జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్ కో ఇంజినీరింగ్ కాలేజి, ప్రతీ జిల్లాకో మెడికల్ కాలేజ్, వందలాది ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి మహిళలకు విద్యను దగ్గర చేశారు. మహిళలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు - రివాల్వింగ్ ఫండ్ అందజేత వంటి కార్యక్రమాలతో ఆర్థికంగా వారిని నిలబెట్టారు. 1997లో బాలిక శిశు సంరక్షణ పథకం కింద పుట్టిన ఆడబిడ్డకు బ్యాంకులో రూ.5 వేలు డిపాజిట్ చేసి 12 ఏళ్లు వచ్చాక వడ్డీ సహా చెల్లింపు అనే కార్యక్రమాన్ని కూడా చంద్రబాబునాయుడు నాడు అమలు చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థినిలకు ఉమ్మడి రాష్ట్రంలోనే ఉచిత సైకిళ్ల పథకం అమలు చేశారు. 2014 తరువాత కూడా ఆ పథకాన్ని అమలు చేశారు. తద్వారా గ్రామాల్లో ఆడబిడ్డలు స్కూళ్లకు వెళ్లడానికి సౌకర్యం కల్పించారు. 2014 తరువాత మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఆత్మగౌరవం కింద మరుగుదొడ్లు మంజూరు చేశారు. అన్న అమృత హస్తం కింద గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చే కార్యక్రమం కూడా నాడు ప్రారంభించిందే. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్, బాలామృతం వంటి పథకాలతో తల్లులకు అండగా నిలిచారు. పెళ్లి కానుక వంటి పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి సహాయం చేశారు.

# వైఎస్ జగన్ వ్యాఖ్యల్లో తప్పేముందీ?

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించిన చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడని, అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదని అన్నారు. వ్యవస్థలను భ్రష్టుపట్టించేలా ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.. ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు అర్థాన్నే చంద్రబాబు మార్చేశారు. ఎన్నికల అధికారులు, పోలీసులతో ప్రభుత్వం కుమ్మక్కై దొంగ ఓట్లతో గెలిచింది. ఎందుకు ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇంత అభద్రతతో వ్యవహరించింది.? మాది మంచి పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఎందుకు ప్రజాతీర్పును కోరకుండా, వ్యవస్థలను భ్రష్టు పట్టించి, అడ్డదోవలో గెలుపొందేందుకు తెగించింది..? ఎన్నికలు అంటేనే నిస్పక్షపాతంగా ఉండాలి. స్థానిక ఎంపీని పోలీసులు ఉదయం నుంచే అదుపులోకి తీసుకుని ఆంక్షలు విధించారు. కానీ కూటమి ప్రభుత్వంలోని మంత్రి, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా తమతో వందల కార్యకర్తలను వెంట పెట్టుకుని సెగ్మెంట్‌లో తిరుగుతుంటే, వారికి పోలీసులు భద్రత కల్పించారు. ఓటు హక్కు కోసం పోలింగ్ కేంద్రాలకు వెళ్ళిన ఓటర్ల నుంచి స్లిప్‌లను లాక్కుని, పక్క నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారు. టీడీపీలో మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ వంటి పదవుల్లో ఉన్న నాయకులే దొంగ ఓటర్ల అవతారం ఎత్తితే, ఆ పక్కనే కలెక్టర్, డీఐజీ, డీఎస్పీ, సీఐ వంటి అధికారులు ఉండి వారితో ఓట్లు వేయించారు. పైగా ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయంటూ వారే ప్రకటించుకుంటున్నారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి



బ్లాక్‌డే. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి పరిణామాలు జరగాలని కోరుకోకూడదు. మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పెట్టిన ఫోటోలోనే దొంగ ఓటరు చాలా స్పష్టంగా కనిపిస్తున్నారు. దీనినేమంటారు? కూటమి ప్రభుత్వానికి తమ పనితీరు మీదే నమ్మకం లేదు. తమ గెలుపు మీద అంతకంటే నమ్మకం లేదు. అందుకే దౌర్జన్యాన్ని, పోలీసులను నమ్ముకున్నారు. ఇటువంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఒక చిన్న మండల స్థాయి ఎన్నికలకు ఇంతగా దిగజారిపోవాలా? దీనివల్ల ప్రభుత్వంకు ఏమైనా ఇబ్బంది ఏర్పడుతుందా? వ్యవస్థలనే నష్టపరిచేలా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తీరు అత్యంత ప్రమాదకరం. ఈ పరిణామాలనే మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ప్రశ్నించారు. ఇంత వయస్సు వచ్చిన సీఎం చంద్రబాబుకు బహుశా ఇవే చివరి ఎన్నికలు కూడా కావచ్చు, జనం మంచిగా చెప్పునే పనులు చేయాలే కానీ ఇలాంటి మచ్చ తెచ్చుకునేలా చేస్తారా అని ప్రశ్నిస్తే తెలుగుదేశం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వైయస్ జగన్ గారు మాట్లాడిన దానిలో తప్పేముందీ? చంద్రబాబు చేసిన ఇటువంటి అప్రజాస్వామిక విధానాల వల్ల ఆయన చరిత్రలో మచ్చపడిన నేతగా నిలిచిపోతాడు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు కనీసం పోటీ చేసిన అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వరా? పక్క నియోజకవర్గంకు చెందిన టీడీపీ నాయకులను తీసుకువచ్చి, క్యూలైన్లలో నిలబెట్టి వారితో ఓట్లు వేయించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీరంతా దొంగ ఓటర్లు అని మేం చెబితే వారిపై చర్యలు ఏవీ? పులివెందుల్లో జరిగింది రిగ్గింగ్.

**డీఐజీ కోయ ప్రవీణ్ తీరు దారుణం:**
కోయ ప్రవీణ్ డీఐజీ స్థాయి అధికారిగా వ్యవహరించిన తీరు దారుణం. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన ఒక అధికారి ఏకపక్షంగా వ్యవహరించే తీరు ఇదేనా? కడప పార్లమెంట్ సభ్యుడిని ఉదయం నుంచి నిర్బంధంలోకి తీసుకుంటారు. కూటమి ప్రభుత్వంలోని మంత్రిని మాత్రం పోలీస్ బందోబస్త్ మధ్య సెగ్మెంట్‌లో విచ్చలవిడిగా తిరిగేందుకు అనుమతిస్తారు. ఇటువంటి వారి వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుంది. సీఎం చంద్రబాబుకు ఇంత అభద్రతాభావం ఉందని అనుకోలేదు.

**మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ..**
పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాట్లాడిన ఎంపీ రాహూల్ గాంధీ దేశంలో జరిగిన ఓట్ల అక్రమాలపై మాట్లాడారు. దీనిలో ఏపీలోనూ ఇదే తరహాలో అక్రమాలు జరిగాయి. దానిపై కూడా ఆయన ఎందుకు ప్రస్తావించలేదని వైయస్ జగన్ ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందనే దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జరిగిన అక్రమాలపై మాట్లాడకపోవడం వెనుక ఉద్దేశాలను వైయస్ జగన్ ప్రశ్నించారు

# రంగంలోకి మంత్రుల కమిటీ సూచనలు కోరుతున్న బృందం

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినేట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజేయవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

## పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు టీడీపీ కైవసం

**అమరావతి :** ఏపీలో నిన్న జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యింది. వైసీపీకి కంచుకోటగా ఉన్న పులివెందుల , ఒంటిమిట్ట స్థానాలు టీడీపీ పరమయ్యాయి. గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి గెలుపొందారు. తొలి రౌండ్ ముగిసే సరికి ముద్దు కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఇరుగంరెడ్డి సుబ్బారెడ్డికి 6, 351 ఓట్లు పోలయ్యాయి. 6, 267 ఓట్ల మెజారిటీతో టీడీపీ గెలుపొందింది.

**పులివెందుల..**

పులివెందుల జడ్పీటీఎసీ ఉపఎన్నికలో విపక్ష వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉంటూ వస్తున్న పులివెందులలో 30 ఏండ్ల తర్వాత అధికార టీడీపీ జెండా ఎగురవేసింది. ఘర్షణలు, పోలీసుల పహారా మధ్య సాగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థిపై 6వేల 52 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6735 ఓట్లు రాగా, వైసీపీ క్యాండిడేట్ హేమంత్ రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. దీంతో 30 ఏండ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ స్థానం టీడీపీ వశమైంది. 2016లో మినహా మిగిలిన ఐదుసార్లు వైఎస్ కుటుంబం నిలబెట్టిన అభ్యర్థులే ఏకగ్రీవం అయ్యారు. 2016లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరఫున నామినేషన్ వేసిన అభ్యర్థి.. అనతరం వైసీపీలో చేరారు. దీంతో బ్యాలెట్ పేపర్లలో సైకిల్ గుర్తు ఉండటంతో ఆ పార్టీకి 2500 ఓట్లు పోలయ్యాయి.

## జగన్‌ది నీతిమాలిన రాజకీయం

**విజయవాడ:** తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనలా బలప్రదర్శన యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. “ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌ది. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడు” అని షర్మిల మండిపడ్డారు.

## విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేసిన వినోద్ నాగమణి దంపతులు

**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 14:**



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల కారిపాకంలో విద్యార్థులకు వినోద్ నాగమణి దంపతులు ఐడి కార్డులు పంపిణీ, వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారిపాకం నందు గురువారం ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా ప్రధానోపా ధ్యాయులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సహాయం చేయడం మంచి పరినామం అని కొనియాడారు,ఈ సందర్భంగా వినోద్ నాగ మణి దంపతులు కుమార్తె తనూజను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు చిరు సత్కారం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుష్యంత రెడ్డి, వెంకటరమణ, మీరయ్య, మునెమ్మ, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు ,కుమార్,శ్రీనివాసులు, మనోహర్, విద్యార్థులు పాల్గొనారు.

# సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్‌లో నూతన రోడ్లు...

## సిఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్‌కు తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటుకు కృషి..

**సిఆర్ఎస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉంది..**

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్‌ప్రెస్,ఆగష్టు 14 :**
రేణిగుంట సిఆర్ఎస్ కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు... రేణిగుంట సిఆర్ఎస్ నందు గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా ఛైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఆవరణలో దేవసహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటీ పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ముందుగా సిఆర్ఎస్‌లోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ యూనియన్ కార్యాలయాలకు వెళ్లి బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఉద్యోగులు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. తనకు చిన్ననాటి



నుంచి సిఆర్ఎస్ తో ప్రత్యేక అనుబంధం ఉందని తన తండ్రి ముత్యాల రెడ్డి కూడా సిఆర్ఎస్ ఉద్యోగి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేసారు.. ఇప్పుడు తాను తుడా ఛైర్మెన్‌గా తన తండ్రి జ్ఞాపకార్థం సి ఆర్ ఎస్ ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఆర్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ తమ నివాస క్వార్టర్స్‌లో నూతన రోడ్లు వేయాలని అదేవిధంగా తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని



కోరారు. ఈ సందర్భంగా స్పందించిన తుడా చైర్మన్ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లను వేస్తామని,తెలుగంగ పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సి డి ఎమ్ ఎస్ హిమజ బాయ్, ఏడబ్ల్యూపిఓ శ్రీనివాసరావు,డిప్యూటీ సీఎమ్ఈ రమేష్, ఏడిఇ రాజా రాజమోహన్, ఉద్యోగ సంఘం నాయకులు బాబు, సదాశివరెడ్డి, ముని కుమార్, శశిధర్,మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణంలో అభయ భవిత





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 14:**
అభయ ఫౌండేషన్ ఫౌండర్ స్వామి బాలచంద్ర గురూజీ స్వయంగా పాల్గొని 1500మంది స్టూడెంట్స్ మరియు కాలేజీ సిబ్బంది. అభయ భవిత టీం అందరు పాల్గొన్న ఈ కార్యక్రమం దాదాపు 4 గంటల సమయం జరిగింది.స్వామి బాలచంద్ర మాట్లాడుతూ ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండటం, రక్షణ కోసం సామాగ్రి, సహాయం కోరడం, విదిలేని లేని పరిస్థితిలో గట్టిగ అరవడం, ఇతరులు అనుచిత స్పర్శవ్యతిరేకించడం, దర్యంగా ఉండటం, తన శక్తి సామర్థ్యాలు గుర్తిండం, ప్రతిగటించండం, బాధలు పంచుకోవడం, హెల్ప్ లైన్ కు కాల్ 1098/100 ఫోన్ చేసి సహాయం కోరాలని చాలా అద్భుతంగా ఆడ పిల్లలుతో మాట్లాడినారు, కార్యక్రమంలో బీసీఎన్ గ్రూప్ కాలేజీ చైర్మన్ బిసి నాగరాజు, ప్రిన్సిపాల్ సుధాకర్, సుధారాణి కాలేజీ సిబ్బంది, కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ చైర్మన్, శివాజీ సెక్రటరీ శరవణ, అభయ భవిత కోఆర్డినేటర్ టివి రమణ, ట్రైనర్స్ శ్రీనివాస్, రెడ్డెమ్మ, మలర్, శంషాత్‌లత, నాగవేణి, పాల్గొన్నారు.

## 500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ..!!



**నందలూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 14:**
అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలో ప్లాస్టిక్ జాతీయ జెండాలను నిషేధించాలని ప్రతిఒక్కరిలో చైతన్యం రావాలని సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ వాంద్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి 500 అడుగుల భారీ జాతీయ జెండాతో జూనియర్ కళాశాల నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాంద్రాసి పెంచలయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ తయారుచేసిన జాతీయ జెండాలను వినియోగించరాదని జాతీయ జెండా ప్రాముఖ్యత కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని ఈ భారీ జాతీయ జెండా నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి సమాజ సేవా సమితి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్ కే జావిద్ భాష ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి కంచు(వి)కోటలో సంబరాలు.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 14:**
పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాల్లో టిడిపి శ్రేణుల్లో జోష్ పెరిగింది జగన్ కంచు కోట బద్దలు కొట్టిన టిడిపి కుటుంబాలు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్ అన్నారు. ఈ సంబరాలు పల్లెల నుండి పట్టణాల వరకు అంతా పసుపు మాయమైందని కడప గడప ఇప్పుడు పసుపుతో శుద్ధి చేయబడిందని ఈ ఎన్నికల ఫలితాలు వైసీపీ శ్రేణులను నిరాశపరిచిందని పులివెందుల ప్రజలకు అభివృద్ధికి బాట సూపించిందని రంగనాథ అన్నారు. ఈ విజయం ముమ్మాటికీ అభివృద్ధి కోరుకునే ప్రజలదని అభివృద్ధి వైపు అడుగులు నేర్పుతున్న టిడిపి దేనిని పసుపు తమ్ముళ్లు టపాకాయలు కాల్చి సంబరాలు చేసినారు. కాగా పులివెందులలో తొలిసారి టిడిపి విజయం సాధించిందని 1995 నుంచి కూడా అక్కడ కాంగ్రెస్ వైసిపి పార్టీలే గెలుస్తూ వచ్చేవని ఒక కుటుంబానికే రాజకీయం అనుకూలంగా ఉండేదని, ఈ సందర్భంలో అక్కడ టిడిపి భారీ మెజార్టీతో గెలవడం చరిత్రను తెలుగు రాసిందని తెలిపారు. పులివెందులలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవడంపై వీకోటలో కాకుండా యావత్ ఆంధ్ర రాష్ట్రమంతా స్వీట్లు పంచుకున్నారని ఇదో చరిత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ధీరజ్ సహకార బ్యాంక్ చైర్మన్ నారాయణస్వామి ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ నాగభూషణం టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.4.05తో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం



**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు14:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కనుమల దొడ్డి గ్రామం నుండి రాళ్ళబూదుగురు గ్రామం మీదుగా కర్ణాటక బోర్డర్ వరకు గల బిటి రోడ్ల గుంతలను మరమ్మత్తు చేయుటకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4.05 కోట్లు రూపాయలను నిధులు మంజూరు చేసినవిషయం విధితమే ఇందులో భాగంగా గురువారం రాళ్ళబూదుగూరు గ్రామంలో 250 మీటర్ల సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలుమాట్లాడుతూ గుంతల మయంగా ఉన్నటువంటి రోడ్డును మరమ్మత్తు చేస్తున్నందున స్థానిక ప్రజల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీ,ఎస్ బసవరాజు, జయరాజు బీ.ఎం. కుమార్, ఎం ఆర్ నారాయణ, బిఎస్ఎన్ఎల్ మురళి,మరియుపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మునేశ్వర స్వామి మెగా పూజ స్టోర్స్‌ను

## ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి



**వెదురు కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్14:**
పచ్చికాపలంలో (మునేశ్వర స్వామి) మెగా పూజ స్టోర్స్‌ను ప్రారంభోత్సవంలో మాజీజడ్పిటిసి సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి, స్థానిక ప్రజలకు అన్ని రకాల అందు బాటులో ఉండే పూజ సామాన్లు, ఫ్యాన్సీ సామాగ్రి సరసమైన ధరలకు లభిస్తాయని ప్రొప్రైటర్ లలితా మురళి రెడ్డిలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 14:**
శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులు తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు , శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ సమావేశం భవిష్యత్తులో పార్టీ నీ ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఏ విధమైనటువంటి కార్యాచరణ రూపొందించాలి. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సైనికుల వలె పనిచేసి పార్టీ పునర్నిర్మాణం చేయాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా నియమింపబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నియమితులైన జేడీ శీలం, మస్తాన్ వలిను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, బాలరాజు రెడ్డి,రజ్జిక్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తి, దేశభక్తిని పెంపొందించాలన్న లక్ష్యంగా

# హర్ ఘర్ తిరంగా

### డా. చంద్రప్ప బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు






**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్14:**
శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ 109వ పోలింగ్ బూత్ నందు హర్ ఘర్ తిరంగా లో భాగంగా తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. వార్డు ప్రజలు ఆనందంతో జాతీయ జెండాను తమ ఇంటి పై ఎగురవేస్తామని ఆనందోత్సాహాలతో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ జాతీయ జెండా మన గౌరవం, మన స్వాతంత్రం ,త్యాగాల ప్రతీకని ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురువేయడం ద్వారా దేశానికి తన కృతజ్ఞత, నిబద్ధతను వ్యక్తపరచాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు జరుగుతున్న ఈ కార్యక్రమం మన అందరిలో దేశభక్తి జ్వాలను మరింత ప్రజ్వలింప చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంబరాలు కార్యక్రమంలో దేవలంపేటలో ట్రాక్టర్ ర్యాలీ

### జండా ఊపి ప్రారంభించిన వి ఎం రాహుల్



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 14:**
పెనుమూరు మండలంలో నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాలు మేరకు జరుగుతున్న రైతు సంబరాలు కార్యక్రమా నికి, వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామం నుంచి రైతుల ట్రాక్టర్లతో విజయో త్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వి.ఎం. థామస్ తనయుడు వి ఎం. రాహుల్ జండా ఊపి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, థామస్ వ్యక్తిగత కార్యదర్శి దాము, బూత్ కన్వీ నర్ మారేపల్లి మురళి, బూత్ కన్వీనర్ బొగ్గుల పవన్ కుమార్,యువ నాయకు లు భాష్యం సతీష్ నాయుడు, బూతు కన్వీనర్ మునిరాజు రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు మురళి రెడ్డి, రెడ్డి కుమార్, పైని, వర్మ, బిజెపి నాయకులు మురళి, శేఖర్ మందడి తదితరులు పాల్గొన్నారు.

### కోలాహలంగా అంగరంగ వైభవంగా

## శ్రీకాళహస్తిలో మువ్వన్నెల జెండాల ర్యాలీ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 14:**
శ్రీకాళహస్తి ఆగష్టు 13 నుంచి 15 వరకు తిరంగా ర్యాలీ, ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేద్దాం మన దేశ ఐక్యతను చాటుకుందాం అనే నినాదంతో జాతీయ జెండాను ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరి గుండెకు చేరే విధంగా మువ్వన్నెల జెండాలను భారీగా చేత పట్టుకొని పుర వీధుల్లో త్రివర్ణమయంతో భారత్ మాతాకీ జై,జైజై మాతా భారత్‌మాతా అంటూ వందే మాతరం అనే నినాదాలుతో కోలాహలంగా మువ్వన్నెల జెండాలు ఊపుతూ అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా మువ్వన్నెల జెండాలతో హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా అంటూ ర్యాలీ యాత్ర భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అతిథిగా పాల్గొని, రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తిరుపతి జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బి.జె.పి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్కూలు, కాలేజీ విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్మన్

## చంద్రశేఖర్‌కు కూటమి శ్రేణుల సన్మానం.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 14:**
అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు వాసు నూరి చంద్రశేఖర్‌కు రాష్ట్ర జంగం సంక్షే మం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు మహిళలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్‌అధ్యక్షతన నిర్వహించారు. చంద్ర శేఖర్ మాట్లాడుతూ జంగం సంక్షేమ,కార్పొరేషన్ చైర్మన్ నియామకానికి సహాయ సహకారాలు అందించి శాయ శక్తుల కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జంగం సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా తనవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రెడ్డప్ప రెడ్డి మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి మొహమ్మద్ పీర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు లక్ష్మీకాంతమ్మ,వనిత,మీనా చంద్రలేఖ, షమ, టి ఎన్ ఎస్ ఎఫ్ ముబారక్, కేజిఎన్ రెడ్డి భాషా, ఫైరోజ్, కొటాల శివ ఖాజా, అర్షద్,ఎన్టీఆర్ నఫీజ్, సలీం,ఇర్షాద్, ఖలీద్,నాగేంద్ర,బాల,బాబు అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143